



# విజయభాను

46 Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, మంగళవారం 31-10-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 44 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## స్థిరమైన ప్రభుత్వంతోనే దేశంలో శీఘ్ర అభివృద్ధి



మెహసానా: దేశం శీఘ్ర అభివృద్ధి దిశగా దూసుకుపోతుండటం, ప్రపంచ దేశాల నుంచి ప్రశంసలు అందుకోవడానికి ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడమే కారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రూ.5.950 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని సోమవారంనాడు శంకుస్థాపన చేశారు. అనంతరం మెహసానా జిల్లా ఖేరాలులో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, గుజరాత్‌లో చిరకాలంగా అధికారంలో ఉన్న సుస్థిర ప్రభుత్వం వల్లే ఒక నిర్ణయం వెంబడి మరో నిర్ణయం తీసుకోవడం, తద్వారా రాష్ట్రానికి ఎంతో లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఒకసారి మాట ఇస్తే దానిని తప్పనిసరిగా తాను నెరవేరుస్తానని ప్రధాని చెబుతూ..."మీరు ప్రధానిగా కంటే నరేంద్రభాయ్‌గానే నన్ను ఎక్కువ ఆదరిస్తుంటారు.

మీ నరేంద్రభాయ్ ఒకసారి ప్రతిజ్ఞ చేస్తే తప్పకుండా నెరవేరుస్తాడనే విషయం మీ అందరికీ తెలుసు" అని ప్రధాని అన్నారు. కాగా, దీనికి ముందు బనస్కాంత జిల్లాలోని అంబా ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు చేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి - రైలు ప్రమాద క్షతగాత్రులకు పరామర్శ





విజయనగరం, (విజయభాను న్యూస్) : రైలు ప్రమాద బాధితులకు, వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి హామీ ఇచ్చారు. వారిని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. విజయనగరం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కంటకాపల్లి రైలు ప్రమాద బాధితులను ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి సోమవారం పరామర్శించారు. ఆసుపత్రి వార్డుల్లో ఉన్న మొత్తం 29 మంది క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ప్రతీ ఒక్కరి వద్దకూ వెళ్లి ఆప్యాయంగా పరామర్శించారు. రైలు ప్రమాదం జరిగిన తీరు, వైద్య సదుపాయంపై ఆరా తీశారు. వారిని ఓదార్చారు. పూర్తిగా కోలుకొనే వరకు వైద్య సహాయాన్ని అందిస్తామని అన్నారు. ప్రతీఒక్కరూ వీలైనంత త్వరగా కోలుకొనే విధంగా, మరింత



మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు.

అనంతరం మృతుల కుటుంబ సభ్యలను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అన్నివిధాలా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రమాద సంఘటనను వివరిస్తూ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను ముఖ్యమంత్రి తిలకించారు. ప్రమాదం జరిగిన తీరును, తీసుకున్న సహాయ చర్యలను మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, రైల్వే ఉన్నతాధికారులు సిఎంకు వివరించారు. మధ్యాహ్నం సుమారు 1.20 గంటలకు విశాఖ నుంచి హెలీకాప్టర్‌లో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్న సిఎం, 1.35కు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చారు. దాదాపు గంటన్నర సమయం క్షతగాత్రులను,

తరువాయి 2లో..

# సరికొత్త ట్రంప్ స్క్రాంబ్లర్ 400 ఎక్స్

- విశాఖలోని ట్రంప్ వైజాగ్ ఎక్స్పీరియన్స్ సెంటర్ లో ఆవిష్కరణ
- భారతీయ మోటార్ సైకిల్ పరిశ్రమకు ఒక ప్రతిష్టాత్మకమైన రోజు
- ట్రంపు స్క్రబ్లర్ 400 ఎక్స్ ఆవిష్కరించిన ప్రోబైకింగ్ సర్కిల్ హెడ్ గౌతమ్ మోడీ, వరుణ్ బజాజ్ సీఈవో శ్రీనివాస్ ఆడారి



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): అందరూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న. సరికొత్త ట్రంప్ స్క్రాంబ్లర్ 400 ఎక్స్ బైక్ ఆవిష్కరణ నేడు విశాఖపట్నం, ఇసుకతోట వద్ద గల ట్రంఫ్ వైజాగ్ ఎక్స్పీరియన్స్ సెంటర్లో ముఖ్య అతిధి ప్రోబైకింగ్ సర్కిల్ హెడ్ గౌతమ్ మోడి మరియు వరుణ్ బజాజ్ సిఇఓ శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా గౌతమ్ మోడి మాట్లాడుతూ, "భారతీయ మోటారైసైకిల్ పరిశ్రమకు ఒక ప్రతిష్టాత్మక దినంగా ఈ కార్యక్రమం నిలవనుంది. బలమైన బైకింగ్ సంస్కృతిని, బలమైన కమ్యూనిటీని పెంపొందించడానికి ఇది మా మొదటి అడుగు.ట్రంప్ స్క్రాంబ్లర్ 400 ఎక్స్ బైక్తో మేము మా డీలర్ భాగస్వామితో కలిసి బ్రాండ్ ట్రంప్ ను ఔత్సాహిక రైడర్లకు సరసమైన ఎంపికగా మార్చే ప్రయాణాన్ని ప్రారంభించాము. " అని పేర్కొన్నారు.

ట్రంప్ స్క్రాంబ్లర్ 400 ఎక్స్ లో యూరో 5 ప్రామాణిక టిఆర్-సీరీస్ ఇంజన్, 6 స్పీడ్ గేర్ బాక్స్, 835 ఎంఎం సీట్ హైట్, 195 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్, ప్రీలోడ్ అడ్జస్టబుల్ రీయర్ మోనోషాక్, 320 ఎంఎం డిస్క్ మరియు ఎబిఎస్ తో కూడిన పవర్ఫుల్ రేడియల్ కాలిపర్, ఇంటెగ్రేటెడ్ ఫుల్-ఫీచర్ ఎల్సీడీ డిస్ప్లే, క్లాస్ లీడింగ్ 10,000 మైల్/16,000 కి.మీ సర్వీస్ ఇంటర్వెల్ వంటి ప్రత్యేకతలు కలవు. ట్రంప్ స్క్రాంబ్లర్ 400 ఎక్స్ రూ.2,62,996/- లక్షల ఎక్సోషోరూం ధరకే అందుబాటులో ఉంది. ఈ కార్యక్రమంలో వరుణ్ సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.




## చంద్రబాబు మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్




అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నిర్ణయం వెల్లడిస్తామని న్యాయమూర్తి తెలిపారు. మెయిన్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు ఎప్పుడనేది మంగళవారం నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.

స్కిల్ కేసులో ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదించారు. మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వర్చువల్‌గా వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. చంద్రబాబు ఆరోగ్యం దృష్ట్యా బెయిల్ ఇవ్వాలని.. కంటికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారని చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది.

## రైలు ప్రమాద ఘటనాస్థలంలో పట్టాల పునరుద్ధరణ

విజయనగరం: విజయనగరం జిల్లాలో రైలు ప్రమాద ఘటనాస్థలంలో యుద్ధప్రాతిపదికన రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. రైళ్ల రాకపోకలకు అనుగుణంగా పట్టాలను పునరుద్ధరించారు. పట్టాలపై గూడ్స్ రైలుతో ట్రయల్ రన్ నిర్వహించారు. విశాఖ-విజయనగరం డౌన్‌లైన్ ట్రాక్ వైపు గూడ్స్‌ను అధికారులు నడిపారు. గూడ్స్ వెళ్లిన తర్వాత అదే పట్టాలపై ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ వెళ్లినట్లు అధికారులు తెలిపారు. పునరుద్ధరణ చర్యలపై వాల్తేర్ రైల్వే డివిజన్ అధికారులు స్పందించారు. "యుద్ధ ప్రాతిపదికన 19 గంటల్లోనే ట్రాక్ పునరుద్ధరణ చేశాం. డీఆర్ఎం సహా ఇతర సాంకేతిక సిబ్బంది ఘటన జరిగిన అరగంటలోనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ఘటనలో 13 మంది మరణించారు. 30 మంది గాయపడ్డారు. జిల్లా యంత్రాంగం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బంది పునరుద్ధరణ పనులల్లో ముమ్మరంగా పాల్గొన్నాయి. దెబ్బతిన్న కోచ్‌లను జాగ్రత్తగా తొలగించడం, పక్కనే ఉన్న ట్రాక్‌లలో ట్యాంకర్‌లను వేరు చేయడం వంటివి ఇందులో ఉన్నాయి. తూర్పు కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్ శర్మ సహా ఇతర సీనియర్ అధికారులు ఈ ఆపరేషన్ పూర్తయ్యే వరకు సాయం చేశారు. రైలు సేవల పునరుద్ధరణ కోసం 1000 మందికి పైగా కార్మికులు, సిబ్బంది, వివిధ విభాగాలకు చెందిన సూపర్‌వైజర్లు నిర్విరామంగా పని చేశారు. ప్రమాదం కారణంగా 47 రైళ్లు రద్దయ్యాయి. 24 రైళ్లను దారి మళ్లించాం. 8 రైళ్లు షార్ట్ టెర్మినేట్ చేశాం. మరో 8 రైళ్లు రీషెడ్యూల్ చేశాం" అని వాల్తేర్ డివిజన్ రైల్వే అధికారులు ప్రకటించారు.




## కాలిపోయిన వ్యక్తి ఎవరో తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలి



భీమునిపట్నం : విజయబాను న్యూస్ కాలిపోయిన వ్యక్తి ఎవరో తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించండనీ సి.ఐ రమేష్ తెలిపారు. స్థానిక బీచ్ రోడ్ ,కొబ్బరి తోట వద్ద కాలిపోయి ఒక వ్యక్తి ఉన్నారనీ స్థానికులు ఫిర్యాదు మేరకు భీమిలి ఎస్.ఐ తాతారావు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే పోలీసులు ఆ వ్యక్తి వివరాలు కనుక్కుని ఉండగా తెలియని భాషలో మాట్లాడి వెంటనే మృతి చెందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్.ఐ తాతారావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తి కాలిపోయి నట్లు సమాచారం అందడంతో అక్కడకు వెళ్లి చూడగా ఆ వ్యక్తి కాలిపోయి ఇంచుమించు నెలరోజులయి ఉండవచ్చునీ ,ఆసుపత్రిలో చికిత్స కూడా జరుగుతుందనీ,అయితే ఆవ్యక్తి ఎలా ఇక్కడకు వచ్చారో,లేకపోతే ఎవరైనా ఇక్కడ వదిలి వెళ్ళారో తెలియాల్సి ఉందనీ చెప్పారు.

ఎవరైనా బంధువులు వచ్చినట్లయిన భీమిలి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలనీ చెప్పారు.

## కార్మికుల పెండింగ్ బకాయిలు యాజమాన్యం వెంటనే చెల్లించాలి

భీమునిపట్నం : విజయభాను న్యూస్ కార్మికులకు రావలసిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు అన్నారు. చిట్టివలస లేబర్ యూనియన్ఏఐటీ యూసీజి ఆర్ భవన్ఆఫీసులో సోమవారం జనరల్ సెక్రెటరీకొండపు ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు రావలసిన పెండింగ్ బకాయిలు పిఎఫ్, గ్రాడ్యుటీ, నష్టపరిహారాలు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నందున కార్మికు లందరూ ఆందోళన చెందుతున్నారనీ , ఈ సమస్యలపై యాజమాన్యం వారు వెంటనే స్పందించి చెల్లించాలనీ, లేనియెడలకార్మికులతో ఆందోళన చేపట్టడం తప్పదని ఈ సందర్భంగా యాజమాన్యం వారికి హెచ్చరిస్తున్నామనీ చెప్పారు. కాంగ్రెస్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి మాట్లాడుతూ రిటైర్మెంట్ అయిన కార్మికులకు సుమారు మూడు సంవత్సరాల నుండి పెన్షన్ గురించి అప్లికేషన్ పెట్టుకున్న కూడా చిన్న చిన్న కారణాల చూపుతూ కార్మికులకు సంబంధించిన 10 డి హారాలను పిఎఫ్ ఆఫీస్ వారు రిజెక్ట్ చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ అన్నారు.

అంతేకాకుండా మారు పేర్లు కార్మికులకు కూడా న్యాయం చేయాలని కోరుతున్నారనీ, పై సమస్యలపై యాజమాన్యం వారు తక్షణమే స్పందించి కార్మికులకు వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలనీ లేనియెడల యూనియన్ల నాయకులు కార్మికులతో కలిసి ప్రతి ఘటించక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ ఎం. ఆదినారాయణ రెడ్డి, వేమల అప్పల రెడ్డి, సి.హెచ్ ఆదిరెడ్డి, బోర రామారావు,టిఎన్టియుసి నాయకులు ఎన్. రామారావు, ఎఐటియుసి నాయకులు కానూరు రాంబాబు, చిల్ల రాంపైడి, నూలు ఆదినారాయణ, మా ఊరి వీర్రాజు, బోర అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి ఎస్ వి ఎల్ ఎం ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : ఈనెల 30, 31వ తేదీలలో ఢిల్లీలో జరిగే నా మట్టి నా దేశం జాతీయస్థాయి కార్యక్రమానికి, ఎస్ వి ఎల్ ఎం ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు .నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ గ్రామాలలో సేకరించిన మట్టిని ఢిల్లీలో అమృత కలశం లో నింపుతారు. ఈ కార్యక్రమం లో ఎన్ వై కె యూత్ ఆఫీసర్ జి మహేశ్వర రావు మరియు కళాశాల ఆంగ్ల అధ్యా పకులు మరి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం విశాఖలోని 27వ వార్డ్ 142 వ సచివాలయం పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 27వ వార్డ్ ఇంఛార్జి సర్వేశ్వరరెడ్డి పర్యవేక్షణ లో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం విజుయవంతంగా నిర్వహించారు. వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్య శాఖ షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలను జోరుగా నిర్వహిస్తోంది. శిబిరాల్లో ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యుల సేవలను పొందుతున్నారు. డాక్టర్లు సూచించిన మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. రాష్ట్రంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలను గుర్తించి పరిష్కరించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## చైర్ పర్సన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అచ్యుతాపురం వైసిపి నాయకులు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : యలమంచిలి మునిసిపాలిటి చైర్ పర్సన్ వైసిపి సీనియర్ మహిళ నాయకురాలు పిల్లా రమకుమారిని అచ్యుతాపురం , మునగపాక మండలాల వైసిపి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ఆమె పార్టీలో ఎవరికి ఏ ఇబ్బందీ వచ్చిన అండగా వుంటానని , సమస్యలను పార్టీ అధిష్టానానికి , ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే లాగా చూస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు . అందరూ పార్టీకి కష్టపడి పని చేసి మరల వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలన్నారు . చైర్ పర్సన్ ని కలిసిన వారిలో దొప్పెర్ల సర్పంచ్ కొరుపోలు చిన్నారావు , వైసిపి సీనియర్ నాయకులు ద్వారపురెడ్డి బాబ్జి , అదిక సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు .

భారత ప్రజా సంబంధాలసంఘం విశాఖ శాఖ

## రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్.కు పిఆర్ఎస్ఐ ఆహ్వానం



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ప్రభుత్వ, ప్రైవేటు ప్రజా సంబంధాల అధికారులు సభ్యులుగా గల భారత ప్రజా సంబంధాలసంఘం (పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా) ఈ ఏడాది నవంబర్ 25 నుంచి 27వ తేది వరకుదేశ రాజధాని న్యూఢిల్లీ లో నిర్వహించనున్న అంతర్జాతీయ పిఆర్ ఫెస్టివల్ లో గౌరవ అతిథిగా హజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్.నరసింహరావును ను ఆహ్వానించింది. ఈ మేరకు న్యూఢిల్లీ లో సోమవారం తేది.30.10.2023న జి.వి.ఎల్. నరసింహరావును పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పి.ఆర్.ఎస్.ఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి, పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ సభ్యుడు మరియు భారతీయ జనతా పార్టి ముఖ్య నాయకుడు రామకోటయ్య కలిశారు. జి–20 ప్రధాన అంశంగా నిర్వహిస్తున్న సమావేశాలకు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు హజరవుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా పి.ఆర్.ఎస్.ఐ. నిర్విస్తున్న అంతర్జాతీయ పిఆర్ ఫెస్టివల్ 2023విజయవంతం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసిన జి.వి.ఎల్. తాను 27 వతేదీన కార్యక్రమంలో పాల్గంటానని అంగీకారం తెలిపారు.

## పూడిమడకలో అనధికార లేఅవుట్ పై స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పూడిమడకలో అక్రమ లేఅవుట్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా జనసేన మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేశారు . పూడిమడక రెవెన్యూ పరిధిలోగల సర్వే నంబర్ 127–3 లో అక్రమంగా లేఅవుట్ వేసి , ఇల్లు స్థలాల పేరుతో ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు . సర్వే నంబరు 127–3 లో 2 ఎకరాల 37 సెంట్లు వ్యవసాయ భూమిని చదును చేసి అక్రమ లేఅవుట్ వేసిన వారిపై , వారికి సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు .

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



మృతుల బంధువులను పరామర్శించి, వైద్య సహాయంపై సమీక్షించిన అనంతరం, సుమారు 3.35 గంటలకు ఆసుపత్రి నుంచి బయలు దేరి వెళ్లారు.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటి మరియు పారిశ్రామిక శాఖామంత్రి గుడివాడ అమర్నాధ్, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంఎల్‌సిలు ఇందుకూరి రఘురాజు, పెనుమత్స సురేష్‌బాబు, వరుదు కల్యాణి, ఎంఎల్‌ఏలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, కడుబండి శ్రీనివాసరావు, సిఎం అదనపు కార్యదర్శి ధనుంజయరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపికా పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యుటీ మేయర్లు లయా యాదవ్, కోలగట్ల శ్రావణి, పలువురు నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.










# జగనన్నకు చెబుదాం అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

– జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్.



విశాఖపట్నం అక్టోబర్ 30 :– జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం కార్యక్రమం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 106, జి వి యమ్ సి సంబంధించి 32, పోలీసు శాఖ కు సంబంధించి 15, ఇతర శాఖలకు సంబంధించి 63, మొత్తంగా 216 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ., కె. మోహన్ కుమార్. ఆర్ డి ఓ., హుస్సేన్ సాహెబ్, పోలీస్ , మున్సిపల్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద మృతుల కుటుంబాలను ఆదుకుంటాం: బొత్స

విజయనగరం : విజయనగరం జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. జిల్లా సర్వజన ఆస్పత్రిలో క్షతగాత్రులను మంత్రి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కంటకాపల్లిలో జరిగిన రైలు ప్రమాద ఘటన దురదృష్టకరమని చెప్పారు. సంఘటన ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో జరిగితే 7.30 గంటలకే మేము అక్కడికి చేరుకోవడం జరిగిందన్నారు.

ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలో 29 మంది కి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. "ప్రమాదంలో 13 మంది చనిపోయారు. అందులో ఒకరు రైల్వే ఉద్యోగికావడం వల్ల.. ఆయన మృతదేహం రైల్వేశాఖ స్వాధీనంలో ఉంది. మిగతా 12 మృతదేహాలను సర్వజన ఆస్పత్రికి తీసుకొచ్చాం. వాటిలో ఆరు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయింది. ఆయా మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తాం. ఘటనపై సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ఆయన సూచన మేరకు మృతుల కుటుంబాలకు 10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి 2 లక్షలు, చిన్న చిన్న గాయాలు తగిలిన వారికి ?50 వేలు చొప్పున పరిహారం ప్రకటించాం" అని బొత్స వెల్లడించారు. మంత్రి బొత్స వెంట డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఉన్నారు.

# విశాఖ విమానాశ్రయంలో సియం జగన్‌కు ఘన స్వాగతం

విజయనగరం రైలు ప్రమాద ఘటనా స్థలానికి వెళ్లనున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి, బాధితులకు పరామర్శ.





విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : విజయనగరం కంటకాపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాద ప్రాంతానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం గం.1.16 ని. లకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. ఎయిర్ పోర్ట్ లో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ డా. ఎ.రవి శంకర్, జీవిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ , పార్లమెంటు సభ్యులు ఎం వి.వి. వి. సత్యనారాయణ, బి.సత్యవతి, డిసిసిబి చైర్మన్ కోలాగురువులు, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఆర్డీవో హుస్సన్ సాహెబ్, తహశీల్దార్ జయ , పోలీసులు, ఎయిర్ పోర్ట్ అధికారులు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విచ్చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైలు ప్రమాద ఘటన బాధితులను పరామర్శించేందుకు ప్రత్యేక హెలీకాప్టర్లో మధ్యాహ్నం గం.1.34 ని. లకు విజయనగరం బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ , సీఎంఓ అదనపు కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి వున్నారు.





సీఎం జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికిన విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు డిసిసి చైర్మన్ కోలా గురువులు.

## రజక సంఘ కార్యాలయానికి స్థలం కోసం వినతి

మంత్రి అమర్నాథ్ కు వినతి పత్రం అందజేస్తున్న రజక సంఘం నాయకులు



పరవాడ:- నూతనంగా ఏర్పాటు కాబడిన అనకాపల్లి జిల్లా ప్రధాన కేంద్రంలో రజక సంఘ కార్యాలయ భవన నిర్మాణానికి సర్కార్ స్థలం కేటాయించాలని ఉమ్మడి విశాఖ జిల్లా రజక సంఘం అధ్యక్షులు తోకాడ రాము మరియు అనకాపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాసరావు కోరారు.. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్కు వినతిపత్రం అందజేశారు.. రజక సంఘానికి పక్క భవనం లేక సభ్యులు ప్రతినెల సమావేశాలకు పార్కులు మరియు మైదానాల్లో నిర్వహించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రజక సంఘం సభ్యులకు నియోజక వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.. వీటిపై రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ సానుకూలంగా స్పందించారని సంఘ సభ్యులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పొన్నాడ మోహన్ రావు, ఎం గురుమూర్తి, పి ప్రసాద్, టి శ్రీను, కే నాగేష్, పవన్ కుమార్, ఆర్ అప్పారావు, జాగారపు శీను, సీత అప్పారావు, పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలి

శ్రీకాకుళం, అక్టోబర్ 30 : ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, అధికారులను ఆదేశించారు, అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ, వివిధ సమస్యల పై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న స్పందన వినతుల స్వీకరణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ ఎం గణపతి రావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ అర్జీలు స్వీకరించారు.

# ప్రజా సమస్యలపై ఉమ్మడిగా పోరాటం

- అభిప్రాయ భేదాలు లేకుండా కలసికట్టుగా ముందుకెళ్లాలి
- టీడీపీ- జనసేన కలయిక చారిత్రక అవసరం
- విజయవాడలో సమన్వయ కమిటీ భేటీ
- టీడీపీ నుంచి పరిశీలకుడిగా మాజీ మంత్రి బండారు
- జనసేన పరిశీలకుడిగా చేగొండి సూర్యప్రకాశ్




అమరావతి(విజయభాను న్యూస్) : టీడీపీ-జనసేనను విభజించి పాలించాలని సీఎం జగన్ కుట్ర చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ రెండు పార్టీలు కలయిక చారిత్రక అవసరమని చెప్పారు. విజయవాడలో ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ -జనసేన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాకు చెందిన ఇరు పార్టీల ముఖ్యనేతలు హాజరయ్యారు. టీడీపీ నుంచి పరిశీలకుడిగా బండారు సత్యనారాయణమూర్తి, జనసేన పరిశీలకుడిగా చేగొండి సూర్యప్రకాశ్ హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాలో రెండు పార్టీల మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు లేకుండా కలసికట్టుగా ముందుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజా సమస్యలపై ఉమ్మడిగా పోరాటం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు రాజకీయాల్లో అందరూ సిద్ధాంతపరంగా పోరాడితే జగన్ ఒక్కరే వ్యక్తిగతంగా కక్ష సాధిస్తున్నారని బండారు సత్యనారాయణ మండిపడ్డారు. హైదరాబాద్ మరో అమరావతిలా కాకూడదని తెలంగాణ నేతలు మాట్లాడుకుంటున్నారంటే ఏపీని జగన్ ఎంతలా దెబ్బతీశారో అర్థమవుతోందని విమర్శించారు. రానున్న రోజుల్లో టీడీపీ , జనసేన ఒకేమాట..ఒకేబాటగా ముందుకు సాగుతాయన్నారు. ఎన్నికలకు 90 రోజులే ఉన్నందున ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాక్షస పాలన అంతమొందించేందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేతులు కలిపారని జనసేన రాష్ట్ర పరిశీలకులు చేగొండి సూర్యప్రకాశ్ అన్నారు. వ్యక్తిగత అజెండాలు పక్కనపెట్టి ఐక్య కార్యాచరణతో ముందుకు సాగుదామన్నారు. ఈ సమావేశానికి టీడీపీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, కొనకళ్ల నారాయణ, జనసేన నుంచి పోతిన మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతను పెంపొందించే దిశగా హరిహరాత్మజ అన్నదానం ట్రస్ట్

- మాల ధార స్వాములకు నిత్య అన్నదానాన్ని ప్రారంభించిన సీతంరాజు సుధాకర్




విశాఖపట్నం(విజయభాను న్యూస్): అల్లిపురం వైర్ లెస్ కాలనీలో హరిహరాత్మజ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్, కోదండ రామాలయ కమిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో మాల ధరించిన స్వాములందరికీ నిత్యాన్న దానాన్ని ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో వైసీపీ సీనియర్ నాయకులు సీతంరాజు సుధాకర్ ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో ఆధ్యాత్మికతను పెంపొందించే దిశగా ట్రస్ట్ సభ్యులు ప్రయత్నం అభినందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఈ రోజు నుంచి డిసెంబర్ 9 తేదీ వరకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్వామిలు అందరు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. గత 6 సంవత్సరాలనుంచి దిగ్విజయంగా ఈ మహత్తర కార్యాన్ని నిర్వహిస్తున్నామని రోజుకి 8వందల నుంచి 1200 స్వామిలు వచ్చి ప్రసాదాన్ని స్వీకరిస్తారని తెలిపారు.ప్రతి రోజు ముదు పూటలా స్వాములకి ప్రసాద వితరణ జరుగుతుందని.ఈ సదావకాశాన్ని స్వామీలందరూ వినియోగించుకోవాలని ట్రస్ట్ సభ్యులు కోరేరు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ కదగల శ్రీనివాసరావు,కంచు వెంకటరమణ మూర్తి,కోదండ రామఆలయ అధ్యక్షులు కొత్తపల్లి సుబ్రహ్మణ్యం , కోటేశ్వరరావు,స్థానిక వైసీపీ కార్పొరేటర్లు ఊరుకూటి నారాయణ,ఆళ్ళ లీలావతి, నాయకులు చెన్న జానకిరామ్, స్వాములు అవతార్,లక్ష్మి నారాయణ,బాల శంకర్, శ్రీనివాసా రావు,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ జన్మభూమి; కేసు.. సుప్రీంకోర్టు విచారణ వాయిదా

దిల్లీ: కృష్ణ జన్మభూమి స్థల వివాదంపై విచారణను సుప్రీం కోర్టు నవంబరు 10కి వాయిదా వేసింది. జస్టిస్ సంజయ్ కృష్ణ కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు వెల్లడించింది. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఈ కేసుకు సంబంధించిన అన్ని వివరాలను అందజేయాలని అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథురలో శ్రీకృష్ణుడు జన్మించిన స్థలంలో షాహి ఈద్గా నిర్మించారని, దీనిపై సర్వే చేయించాలంటూ మథుర జిల్లా కోర్టులో గతంలో 9 పిటిషన్లు దాఖలయ్యాయ్యాయి. ఈ పిటిషన్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంతో.. వాటిని మథుర జిల్లా కోర్టు నుంచి అలహాబాద్ ఉన్నత న్యాయస్థానానికి బదిలీ చేయాలని హైకోర్టు మే 26న ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కోర్టులో దాఖలైన పిటిషన్లను తనంతటతానుగా అలహాబాద్ కోర్టు బదిలీ చేయించుకోవడంపై షాహి ఈద్గా కమిటీ నాయకత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. వాళ్ల తరఫున ప్రముఖ న్యాయవాది ఆర్‌హెచ్‌ఏ సికిందర్ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

## ఏపీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ గుహనాథన్ నరేందర్ ప్రమాణం స్వీకారం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిగా జస్టిస్ గుహనాథన్ నరేందర్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆయనచే గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, సీఎస్, డీజీపీ తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరుల అభివృద్ధి పనులను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



గాజువాక **(విజయభాను న్యూస్)** : జివిఎంసి పరిధిలో ఉన్న నీటి వనరుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. సోమవారం ఆయన ఆరవ జోన్ నందు మింది, నాతయ్య పాలెం నీటి వనరుల అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్పొరేషన్ సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్ శ్రీనివాస్, జివిఎంసి బండ్ దారిని సరి చేసి తో కలసి పరిశీలించారు. ముందుగా మింది ప్రాంతంలో 14.6 ఎకరాల స్థలంలో అభివృద్ధి చేస్తున్న నీటి వనరు ప్రదేశాన్ని పరిశీలించి చుట్టూ ఉన్న బండ్ దారిని సరి చేసి స్టోన్ పిచ్చింగ్ చేయాలన్నారు. నాతయ్యపాలెం నీటి వనరు ప్రదేశాన్ని పరిశీలించి నీటిలో 10 వేల గంబుషియా ఫిష్ లను వేయాలని, ఆ బండ్ దారిని సరి చేసి చుట్టూ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని, నీటి వనరుకు వచ్చే ఎంట్రెన్స్ ప్రదేశాన్ని విశాలపరిచే పనులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్ రవి ను, గ్రీన్ కార్పొరేషన్ అసోసియేట్ శ్రీనివాసు ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం జోన్ 6 ,బాల చెరువు రోడ్డును గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ,74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డితో కలిసి పరిశీలించారు. బాల చెరువు నుండి గంగవరం పోర్టు బ్రిడ్జి వరకు తారు రోడ్డు బాగా పాడైయున్నందున వెంటనే తారు రోడ్డును వేయాలని శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ వంశీ రెడ్డి కమిషనర్ కు కోరగా, కమిషనర్ స్పందిస్తూ ఆ రోడ్డు ను వేయుటకు అంచనాలతో ప్రతిపాదనలను తయారు చేయమని పర్యవేక్షక ఇంజనీర్ రవికి కమిషనర్ సూచించారు. గాజువాక ఏరియాలో నున్న పలు ప్రధాన సమస్యలను వివరంగా తెలిపినట్లైతే, వాటిని నేను పరిశీలించి చర్యలు చేపడతానని శాసనసభ సభ్యులు తిప్పల నాగిరెడ్డి కి కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, ఆరవ జోనల్ కమిషనర్ సింహాచలం, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ బాబు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మాధవరావు, ఏసిపి శ్రీ లక్ష్మి, గాజువాక వైసిపి నాయకులు దేవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మానవ జీవన స్థాయిని శాసిస్తుంది...

సనాతనం అంటే ప్రాచీనమైనది, శాశ్వతమైనది అని చెప్పవచ్చు. ధర్మం అనగా మానవత్వాన్ని రక్షించేది. కనిపిస్తున్న, కనిపించని వాటినన్నింటినీ నడిపించే ప్రకృతి నియమావళే ధర్మం. ధర్మం అనే భావనకు భారతీయ మతాలైన హైందవం, బౌద్ధం, జైనం, సిక్కు సంప్రదాయంలో స్వల్ప భేదాలతో చాలా అర్థాలు ఉన్నాయి. ఇవి కాలానుగుణంగా చెప్పబడ్డాయి. చరాచర జగత్తు అస్తిత్వానికి కారణాలను సనాతన ధర్మం నిర్వచించింది. మానవులు తమ సత్సంకల్పాలను ఇతరులకు గానీ, ప్రకృతికి గానీ హాని కలిగించకుండా నెరవేర్చుకుని, ఇహలోకంలో కీర్తినీ, సుఖాన్ని పొందడానికి దోహదం చేసే నియమావళే సనాతన ధర్మమని స్థూలంగా చెప్పవచ్చు.

ప్రపంచ మతాలు అన్నిటిలో హిందూ మతమే అతి పురాతనమైనది. ధర్మం అనేది హిందూ మతంలో ఒక నిర్వాహక సూత్రం. మానవుల ప్రకృతిని, నిర్జీవ పదార్థాలను, విశ్వంలో పరస్పర అనుసంధాన చర్యలను అది వివరిస్తుంది. హిందూ మతంలో రెండు ధర్మాలు ఉన్నాయి. మొదటిది సనాతన ధర్మం. ఇది మార్పు లేనిది, స్థిరమైనది. రెండవది యుగధర్మం. ఇది హిందూ సంప్రదాయంతో స్థాపించబడిన యుగానికి, ఏక కాలానికి చెల్లుతుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే యుగ ధర్మం అనేది కాలానుగుణంగా మారుతుంది.

సనాతన ధర్మాన్ని హిందూ మత విశిష్టతగా అభివర్ణించుతారు. వివిధ అంశాల మీద విజ్ఞుల వివేచనను, సమాజాభివృద్ధికి వారు నిర్దేశించిన నియమాలను మనువుతో మొదలైన ఋషి పరంపర క్రోడీకరించింది. మానవ సమాజాలలో లిపి లేని కాలంలో ఈ నియమాలు నోటి మాట ద్వారా ఉపదేశించబడేవి. అందుచేత సనాతన ధర్మ కాలం ఎప్పటి నుంచి ప్రారంభమయిందో గుర్తించబడలేదు. ఈ అనూచాన ధర్మాన్ని లిఖితపూర్వకంగా పొందుపరిచినవారు వేదవ్యాసుడు, భృగు మహర్షి అని అంటారు. ఈ సనాతన ధర్మాన్నే మనుస్మృతి అని కూడా పిలుస్తారు. వేదాలు, ఉపనిషత్తులు సనాతన ధర్మానికి ప్రాతిపదికలు, ప్రామాణికాలు అని చెప్పవచ్చును.

ప్రజాపతి (బ్రహ్మ), శతప (సరస్వతి) సంతానమే మనువు. అనంతి అనే ఆమెను మనువు భార్యగా బ్రహ్మ సృష్టించాడు. మానవ జాతి అంతా వీరి సంతానమేనని పురాణాలు చెబుతున్నాయి. మనుస్మృతి ప్రాచీనమైన హిందూ ధర్మశాస్త్రం. దీనినే మనుధర్మశాస్త్రం, మానవ ధర్మశాస్త్రం, మను చట్టాలు అని కూడా చెబుతారు. ఇప్పుడున్న మనుస్మృతి ఏడుగురు మనువుల కాలంలో మార్పులు చెందిందని అంటారు.

బ్రహ్మ సృష్టికర్త. ఆయన నోటి నుంచి బ్రాహ్మణులు, భుజాల నుంచి క్షత్రియులు, తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు పుట్టినట్టు ఋగ్వేదం చెప్పింది. వేదాలు చదివి ఆచరించడం, బోధించడం, సమర్పణలు ఇవ్వడం, తీసుకోవడం బ్రాహ్మణుల బాధ్యతబీ ప్రజాకర్షణ, సమర్పణలు, ఇంద్రియానుభవాలతో అనుబంధం తెంచుకోవడం క్షత్రియుల బాధ్యతబీ పశు సంరక్షణ, వర్తకం, వ్యవసాయం వైశ్యుల పై కులాల వారికి సహనంతో సేవ చేయడం శూద్రుల బాధ్యతగా మనుస్మృతి నిర్దేశించింది. నాలుగు వర్ణాలూ ఆదిలో పుట్టుకతో కాక కార్యనిర్వహణా ప్రతిభతో గుర్తింపబడ్డాయి.

కాలక్రమేణా వర్ణాలు జన్మతహ వర్ణాలుగా/ కులాలుగా పరివర్తన చెందాయి. ఏ కులం వారు ఆ కులానికి నిర్దేశించిన పని చేయడం ఆచారంగానూ, నిబంధనగానూ మారింది. ప్రస్తుత యాంత్రీకరణ కాలంలో పూజారులు, సలహాదారులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, కవులు, రచయితలు, తత్త్వవేత్తలను బ్రాహ్మణ వర్ణంగా చెప్పుకోవచ్చును. అలాగే స్వలాభాకాంక్ష లేని పాలకులు, శాసనకర్తలు, న్యాయమూర్తులు, సైనికులు, రక్షకభటులను క్షత్రియులుగా గుర్తించవచ్చు. పెద్ద వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను వైశ్యులుగాబీ శ్రామికులు, చేతివృత్తులు, వ్యవసాయం, ఇంటి పనులు, పారిశుద్ధ్య కార్మికులను శూద్రులుగా పరిగణించవచ్చును.

సనాతన ధర్మం ప్రకారం జీవాత్మ పూర్వ జన్మలలో సముపార్జించిన శక్తి, జ్ఞానాన్ని బట్టి ఏదో ఒక వర్ణంలో జన్మిస్తుంది. శూద్రులు వేదాలు చదివి ఆచరించడానికి అర్హులు కాదు కాబట్టి, ఎన్ని జన్మలైనా వారు సేవక వృత్తికే పరిమితం. సనాతన ధర్మంలో చెప్పిన నియమ నిబంధనలను మూడుభాగాలుగా విభజించవచ్చును. అవి: 1) మోక్ష సిద్ధికై ఆచరించేవిబీ 2) సర్వ మానవ సౌభ్రాతృత్వం వెల్లివిరయడానికి ప్రతీ మనిషి అనుసరించవలసిన ప్రవర్తనారీతులుబీ 3) సమాజాభివృద్ధికి నాలుగు వర్ణాల స్వతస్సిద్ధ బాధ్యతలు. వీటిలో మొదటి రెండూ పూర్తిగా వ్యక్తికే పరిమితమై ఇతరుల జీవనంపై అంత ప్రభావం చూపవు. మూడవది మానవ జీవన స్థాయిని శాసిస్తుంది.

# మున్సిపల్ సమావేశం లో ఎలక్ట్రికల్ ఏఇ పై గరం గరం

సాలూరు విజయభాను న్యూస్ అక్టోబర్ 30 : సాలూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అజెండాలోని ఆరు అంశాలు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం మున్సిపల్ ఏఈ సూరి నాయుడిని కౌన్సిలర్లు ఎలక్ట్రికల్ స్తంభాల కోసం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కి 12 లక్షల రూపాయలు కట్టి సుమారు సంవత్సరం అవుతున్న తరుణంలో పోల్స్ వేసి ఆరు మాసాల అయ్యి వాటికి క్రింద కాంక్రీట్ వేయకన్నా మట్టి రాళ్లు వేసి కప్పి వేయడం జరిగినది దీని విషయమై ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ ని, ఏడి ని ఎందుకు మీరు అడగటం లేదని, వారిని నిలదీయటం లేదని కౌన్సిలర్స్ గరం గరం గా మున్సిపల్ అధికారులను నిలదీశారు. ఎలక్ట్రికల్ పోల్స్ వేసి వాటికి కాంక్రీట్ దిమ్మలు,కాంక్రీట్ వేయకుండా మెటల్ రాయి వేసి మట్టితో నిలబెట్టడం ఇది ఎంతవరకు సమంజసం అని కౌన్సిలర్లు నిలదీశారు. ఆ వేసిన పోల్స్ కు కరెంటు వైర్లు ఇంతవరకు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు వెయ్యలేదని సీరియస్ అయ్యారు. ఈ సమావేశంలో కౌన్సిలర్స్ గొర్లె వెంకటరమణ, పప్పల ప్పల లక్ష్మణరావు, రాపాక మాధవరావు, గొల్లపల్లి వరప్రసాద్ రావు, సింగరపు ఈశ్వరరావు తదితరులు మున్సిపల్ అధికారులను నిలదీశారు. తక్షణమే మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ జోక్యం చేసుకొని కమిషనర్ టి జయరాం మీరు, సాయంకాలం నాలుగు గంటలకి ఏ ఈ, డి ఈ వస్తే నేను మీతో ఫీల్డ్ లో వార్డులు తిరుగుదామని ఎలక్ట్రికల్ పోల్స్ పరిస్థితి పరిశీలిద్దాం అని చెప్పడంతో కౌన్సిలర్లు శాంతించారు. దీని విషయమై ఎలక్ట్రికల్ ఏడి, డిఈ అధికారులకు ఫిర్యాదు చేయండి అని కమిషనర్ టి జయరాం కి తెలియజేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, వైస్ చైర్ పర్సన్ జర్జాపు దీప్తి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి పోరాటాలు వద్దు.. న్యాయవ్యవస్థను నమ్ముకోండి: ఉప రాష్ట్రపతి

గువాహటి: న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రజలు దేశ న్యాయవ్యవస్థను నమ్ముకోవాలని ఉప రాష్ట్రపతిజగ్‌దీప్ ధన్‌ఖడ్ సూచించారు. వీధి పోరాటాలకు దిగకుండా న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించాలని ఆయన అన్నారు. అస్సాం రాష్ట్రం గువాహటి లోని కాటన్ యూనివర్సిటీలో ఆయన మాట్లాడుతూ దేశ పాలనా యంత్రాంగాన్ని శానిటైజ్ చేసి, పవర్ బ్రోకర్లను లేకుండా చేశామని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ లేదా దర్యాప్తు సంస్థల నుంచి సమన్లు అందిన వెంటనే కొందరు వీధుల్లోకి వస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. 'మనకు పటిష్టమైన న్యాయవ్యవస్థ ఉంది. మనం దాన్ని ఎందుకు వినియోగించుకోకూడదు. మన కోర్టులు చాలా అద్భుతంగా పనిచేస్తున్నాయని' చెప్పారు. గతంలో చట్టం అందరికీ ఒకేలా వర్తించదు అనుకునే వారిని తాను చూశానని చెప్పారు. దళారీలు చెప్పినట్లే జరుగుతుందని, అవినీతి రాజ్యమేలుతోందని సాధారణ ప్రజలు అనుకునే వారన్నారు. ఆ రోజులు పోయాయని, ప్రస్తుతం పాలనా వ్యవస్థ నుంచి అవినీతి పూర్తిగా తొలగిపోయిందని ఉప రాష్ట్రపతి అన్నారు. ఒకానొక సమయంలో పాలనా వ్యవస్థలో మధ్యవర్తుల జోక్యంతో అవినీతి ఎక్కువగా ఉండేదని గుర్తు చేశారు. ఆ వ్యవస్థను పూర్తిగా శుద్ధి చేసి, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయడంతో ప్రజలు సమర్థవంతమైన పాలనా ఫలితాలు అందుకుంటున్నారని చెప్పారు. మారిన పాలనా పరిస్థితుల కారణంగా సామాన్య ప్రజలు, విద్యార్థులు ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నారని ఉప రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. యువత ముందుకొచ్చి అన్ని రంగాల్లో దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. "భారత్' గొంతుక ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో వినిపిస్తోంది. ఇది కొందరికి నచ్చడం లేదు. అందుకే భారత్ వ్యతిరేక కథనాలను రూపొందిస్తున్నారు. వాటిని తొలగించాల్సిన కర్తవ్యం మనదే' అని ఉప రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ దావఖానలో వసతులు కరువాయే....

- గిరిజనుల ఆరోగ్యం పట్ల తూ.. తూ.. మంత్ర వైద్యం.
- గిరిజనులకు నాణ్యమైన వైద్యం అందించాలి....
- బిజెపి అరుకు నియోజకవర్గ కో కన్వీనర్ శెట్టి రాజు.



అనంతగిరి విజయభాను న్యూస్, అల్లూరి జిల్లా : అనంతగిరి మండలములో డెంగ్యూ ,మలేరియా కేసులు విజృంభిస్తున్నంప్పటికీ ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించకపోవడం గమనార్హం. గిరిజన గ్రామాలలో మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోవడం అంతర్యం ఏమిటని అరకు బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ శెట్టి రాజు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నల వర్షం సంధించారు. ప్రభుత్వం గిరిజనుల ఆరోగ్యం పట్ల పట్టీ పట్టనట్టు వ్యవహరించడం ప్రజలు ప్రాణాలకు కనీస విలువ ఇవ్వకపోవడం ఏంటని మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొందని తెలిపారు. గ్రామాలలో దోమల నివారణకు ప్రభుత్వ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలకు నిధులు లేకపోగా.. పంచాయతీలలో పనిచేస్తున్న గ్రీన్ అంబసీడర్ కార్మికులను నెలలు తరబడి జీతాలు ఇవ్వకపోవడం గిరిజనుల పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యానికి దారితీస్తుంది. కొండ శివారు గ్రామాల నుంచి గిరిజనులు రోగులను డోలిమూతలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వచ్చినప్పటికీ ఏదో ఒక కుంటి షాపుతో రోగులను అరకు సిహెచ్సికి, విశాఖపట్నం కెజిహెచ్కి రిఫరీ చేయటం సరికాదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు ప్రత్యేక డాక్టర్లు ఎందుకు అని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలో జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో గ్రామాలలో సర్వేలు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సబ్ సెంటర్లోని మందులు కరువు అవుతున్నప్పుడు తమ ఆరోగ్య పరిస్థితిని ఎలా మెరుగుపరుచుకోవాలో తెలియక గిరిజనులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సబ్ సెంటర్లలో పూర్తి వస్తువులు కల్పించి మెరుగైన వైద్యం అందించి గిరిజనుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కొంత శ్రద్ధ చూపించాలని తెలిపారు. కార్యక్రమంలో యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సమరెడ్డి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

# పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్

# పంచాంగం

| తదియ రా.10.45<br>కృత్తిక ఉ. 6.00 వ.రా.10.8ల 11.45 | మంగళవారం<br>31-10-2023 |
|---|---|

a **మేషం** :మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. C **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



**భారత** దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు**: అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారించాలి



కాకినాడ, : జగనన్నకు చెబుదాం(జేకేసీ) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం -స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా..జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, ఇన్చార్జ్ బీసీ సంక్షేమ అధికారి, పెద్దాపురం డీఎల్డీవో కెవన్వీ ప్రసాద్ రాజు, కాకినాడ డీఎల్డీవో పి నారాయణ మూర్తిలతో కలిసి హాజరయ్యె, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. జేకేసీ కార్యక్రమం కింద స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని ఒకే అంశంపై మళ్ళీ మళ్ళీ అర్జీలు నమోదు కాకుండా దృష్టి పెట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

కార్యక్రమంలో ఉద్యోగం, ఉపాధి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూ సమస్యలు, హౌసింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, మురుగు కాలువల శుభ్రం, వైద్య ఆరోగ్యశాఖకు చెందిన అంశాలపై మొత్తం-387 అర్జీలు అందాయని వాటి పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు పంపించడం జరిగిందని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్స్ ఫేస్ యాప్ ను రద్దు చేయాలి



రాజాం (విజయభాను న్యూస్) : అంగన్వాడీలను మానసిక ఒత్తిడి కి గురి చేసే ఎఫ్ఆర్స్ పేస్ యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రామమూర్తి నాయుడు, రాజాం అంగనవాడి ప్రాజెక్టు అధ్యక్ష రాలు బి ,ఉమా కుమారి డిమాండ్ చేశారు . రాజాం మున్సిపాలిటీ పరిధిలో లచ్చయ్యపేట సచివాలయం అడ్మిన్ ఎం ,అనసూయకు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలకు టేక్ హెరీం రేషన్ ఇప్పటి వరకు అమలు చేస్తున్నారు. గర్భిణీలు, బాలింతలకి సరుకులు, బాలసంజీవిని, పాలు, గుడ్లు ఇచ్చే సందర్భంలో ఎస్ఆర్ఎస్ అమలు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైన పద్ధతి కాదని వివరించారు. అంగన్వాడీ సెంటర్లకు ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచెయ్యటం లేదు. మారు మూల ప్రాంతాల్లో, ఏజెన్సీ మండలాల్లో అసలు నెట్ సిగ్నల్ ఉండటం లేదని, 5వ తేదీలోగా ఎస్ఆర్ఎస్ యాప్ వేయించమంటున్నారని ఆరోపించారు. అప్పటికి పాలుగానీ, వై.ఎస్.ఆర్ కిట్లగానీ అసలు రావడం లేదని పేర్కొన్నారు.

ఫోన్లు పనిచెయ్యకపోవడం వలన లబ్దిదారులు వచ్చినప్పుడు సిగ్నల్స్ ఉండక పదే పదే తిరగవలసి వస్తుందని, ఇటువంటి ఇబ్బందులతో ఏ రకంగా ఫేస్ యాప్ ను వాడుతారని ఆవేదన వ్యక్తం చేశారు, అనారోగ్య సమస్యలు, బెడ్ రెస్ట్ లో ఉన్న వాళ్ళకు కూడా ఎస్ఆర్ఎస్ అమలు చెయ్యాలని బలవంతం చేస్తున్నారని, ఈ కారఱంగా అంగన్వాడీ ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురౌతున్నారు.

ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి గర్భిణీలు, బాలింతలకు అమలుచేస్తున్న ఎస్ఆర్ఎస్ యాప్ను రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. గతంలో మాదిరిగా సరుకులు అందజేసి సంతకాలు తీసుకునేవిధంగా అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు రవనమ్మ ,సత్యవతి ,శ్రీవల్లి , దివ్య , వాణి , సంధ్య, లతా ,వాణిశ్రీ ,తదితరులు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలి



రాజాం (విజయభాను న్యూస్) : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజగోపాలనాయుడు అన్నారు. సోమవారం మండలంలో గార్రాజుచీపురుపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు క్షేత్ర స్థాయిలో కార్పొరేట్ వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని వెల్లడించారు. అనంతరం మెడికల్ క్యాంపును, పౌష్టికాహార స్టాల్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ నక్క వర్షిణి, ఎంపీటీసీ సభ్యులు ధర్మాన పద్మావతి, జేసీఎస్ కన్వీనర్ కామోదులు శ్రీనివాసరావు, ఎంపీడీఓ శంకరరావు, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలిండియా బ్యాడ్మింటన్ పోటీలకు అరకులోయ దండ కారుణ్య కళాశాల విద్యార్థి



(విజయభానున్యూస్) : అరకులోయ ఆల్ ఇండియా అండర్ -17 బ్యాడ్మింటన్ పోటీలో ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో విజయవాడ నందు నవంబర్ 1 నుండి 8వ తేదీ వరకు మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో నందు జరుగు పోటీలకు అరకులోయ ఆంధ్ర ప్రదేశ్ దండకారణ్య కళాశాల విద్యార్థి అండర్ -17 విభాగంలోకె.చక్రిమవర్ధన్ (ఇంటర్ సెకండియర్ ) పోటీలకు పాల్గొనున్నట్లు స్థానిక ప్రిన్సిపల్ పి. రాజు తెలిపారు.

## రైలు ప్రమాద బాధితులను పరామర్శించిన : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాద మృతుల కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు.గాయపడ్డ బాధిత కుటుంబాలను ఆసుపత్రిలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నాయకులతో కలిసి సోమవారం నాడు వెళ్ళి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోండ్రు మురళీమోహన్ ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్యం అందించలేక పోవడం సిగ్గుచేటని అన్నారు.క్షతగాత్రులకు అత్యాధునిక వైద్యం అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోండ్రు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎచ్చెర్ల నియోజకవర్గం ఇన్చార్జి కిమిడి కళావెంకటరావు,తేదేపా విజయనగరం జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున,కొల్ల లలితకుమారి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు

ఆమదాలవలస,బూర్జ, అక్టోబర్ 30 : అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కల్లు లాంటివి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు అభివృద్ధి సంక్షేమాన్ని ఈ రాష్ట్రంలో సమాన నిష్పత్తిలో తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన ద్వారా అభివృద్ధికి నిజమైన సారధిగా నిలుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సోమవారం బూర్జ మండలం కొల్లివలస వద్ద సుమారు రెండు కోట్ల 20 లక్షల నిధులతో కొల్లివలస నుండి పాలకొండ వరకు ఆర్ అండ్ బి రహదారికి అభివృద్ధికి శంకుస్థాపన చేశారు.

## ప్రాణం ఖరీదు రూ.10లక్షలు

### అందులోనూ రాష్ట్రేతర మృతులపై వివక్షత
### ఇదీ జగనన్న సానుభూతి పరిహారం



రాజాం : విజయనగరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 14 మంది ప్రయాణికులు మృతి చెందగా, మరో 30 మంది వరకు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆంధ్రాకు చెందిన మృతులలో ఒక్కో ప్రాణానికి రూ.10లక్షలు విలువ కట్టడం శోచనీయమని, దీనికి తోడు ఇతర రాష్ట్రాలకు చెందిన మృతుల ప్రాణం ఖరీదు రూ. 2 లక్షలు ప్రకటించి వివక్షత చూపడం దారుణమని తెలుగుదేశం పార్టీ రాజాం టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శాసపు రమేష్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇటువంటి ముఖ్యమంత్రులను మునుపేనాడూ చూడలేదని, మృతుల కుటుంబాలతో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నట్టుగా ఈ నష్ట పరిహారం ఉందని ఆరోపించారు. తక్షణమే ప్రతీ మృతుని కుయుంబానికి వివక్షత లేకుండా రూ. 25 లక్షలు ఎక్షగ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేసారు.

## అట్టహాసంగా ' ఉపేంద్ర గాడి అడ్డా ' ట్రైలర్ లాంచ్



ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ పతాకం పై నిర్మాత కంచర్ల అచ్యుత రావు స్వీయ సమర్పణ లో నిర్మించిన ఉపేంద్ర గాడి అడ్డా సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ మేరకు హైదరాబాద్ హెూటల్ దశపల్లా లో ఆదివారం అతిరథ మహారథుల సమక్షంలో లో చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. కంచర్ల అచ్యుత రావు కుమారుడు ఉపేంద్ర హీరోగా నటించిన ఈ చిత్రం పాటలు, టీజర్ కి ఇప్పటికే మంచి స్పందన వచ్చింది. ఎస్ కే ఆర్యన్ శుభాన్ రచన, దర్శకత్వంలో ఈ చిత్రం రూపుదిద్దుకుంది. ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ పతాకంపై ఒకేసారి నిర్మిస్తున్న ఆరు చిత్రాల టీజర్లు ప్రదర్శించారు. నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, ఎస్ ఎస్ ఎల్ వి క్రియేషన్స్ పతాకంపై ఐదు సినిమాలు నిర్మాణంలో వున్నాయి. ఆరో సినిమా పోస్టర్ లాంచ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు. కంచర్ల, ఉపేంద్ర బి ఫార్మసీ, ఐ పీ సి 369, అనగనగా కథలా, ఉపేంద్ర గాడి అడ్డా సినిమాలు నిర్మించామని చెప్పారు. 2001 లో సాయి రామ్ సేవా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నా ము అని గుర్తు చేశారు. తన కుమారుడు కూడా చిన్న తనం నుంచే సేవా కార్యక్రమాలను నిర్వహించాడు అని చెప్పారు. దర్శకుడు యాద్ కుమార్ చెప్పిన కథ నచ్చడంతో తొలి సినిమాగా కంచర్ల ప్రారంభించాము అన్నారు. పూర్వం గ్రామాలను భూస్వాములు దత్తత తీసుకుని అభివృద్ధి చేసేవారు అన్నారు. తన తాతయ్య కూడా భూములు దానం ఇచ్చారని ఈ కథాంశం తో కంచర్ల చిత్రం రూపుదిద్దుకుంటుంది అన్నారు. తెలంగాణ యాసలో తీసిన సినిమా ఉపేంద్ర గాడి అడ్డా అన్నారు. ఈ సినిమా నవంబర్ 3 న విడుదల అవుతుంది అన్నారు. సినిమా లాభాల్లో కొంత భాగాన్ని విశాఖ తూర్పు నియోజక వర్గం అభ్యవృద్ధికి ఖర్చు చేస్తాను అన్నారు.

ఒక్కటి రెండు సినిమాలు తీయడానికి కిందా మీదా పడుతున్న ప్రస్తుత తరుణంలో ఒకేసారి ఆరు సినిమాలు నిర్మించడం గొప్ప విషయం అని కొనియాడారు. తద్వారా ఎన్నో కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది అన్నారు. ఉపేంద్ర కు మంచి భవిష్యత్ వుండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు. ఆరో సినిమా టైటిల్ 1920 భీముని పట్నం గా బ్రహ్మానందం ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో చిత్ర హీరోయిన్ సావిత్రి కృష్ణ, కంచర్ల చిత్రం దర్శకుడు యాద్ కుమార్, దర్శకుడు విజయ్, 1920 భీముని పట్నం దర్శకుడు నరసింహా నంది, హీరోయిన్ ప్రియ తదితరులు పాల్గొన్నారు. తమిళం, కన్నడం, మలయాళం భాషల్లో కూడా విడుదల చేస్తాము అన్నారు.

# 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలు ఈ 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తారని స్పష్టమైన హామీ ఇచ్చి వారి మేనిఫెస్టో లో చేర్చాలని ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ డిమాండ్ చేసింది. ప్రజలకు మద్దత్తుగా ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ సోమవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విశాఖ జీవీఎంసీ ప్రధాన కార్యాలయం దగ్గరున్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ నాయకులు ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ అధ్యక్షులు నాయకులు కర్రి ఆదిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట రామారావు, ఉపాధ్యక్షులు ఇలాపండ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎద్దు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షులు కూన రామారావ మొదలగు నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం ఉత్తరాంధ్ర నుండి హైదరాబాద్ కి కూలి కోసం కూడు కోసం వెళ్లిన ఉత్తరాంధ్ర వారికి తీరకి అన్యాయం చేశారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే బీసీ కమిషన్ నివేదిక లేకుండా 26కులాలను బీసీ జాబితా నుండి 2014 ఆగస్టు 14న తొలగించారని చెప్పారు.

వీటిలో ఉత్తరాంధ్ర నుండి వలస వెళ్లిన అరవ, పొందర, సామంతుల, కంద్ర, కళింగ, కూరాకుల, నాగవంశం, తూర్పు కాపు, పోలినాటి వెలమ, కొప్పుల వెలమ, గవర, శెట్టి బలిజ మొ. కులాల ప్రజలు విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని తెలియజేశారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులున్న కానీ ఈ 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నిర్మాణం లో ఉత్తరాంధ్ర వలస కూలీల శ్రమ వుందని, విశాఖవుడా నిధులను రూ.1500 కోట్ల వరకు హైదరాబాద్ ఆదునీకరణకు మళ్ళించారుని వక్తలు ఉద్ఘాటించారు . మన ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గానీ, మన నాయకులు గానీ బాధితుల పక్షాన నిలువలేదని ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ నాయకులు ఆరోపించారు ఉత్తరాంధ్ర వారికి అన్యాయం చేసిన కెసిఆర్ కు బుద్ధి చెప్పాల్సిన సమయం ఇదేనని చెప్పారు. 30 నవంబర్ 2023 న తెలంగాణ అసెంబ్లీ కి జరిగే ఎన్నికల్లో కెసిఆర్ పార్టీని ఓడించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## నవంబర్ రెండవ తేదీన ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర విజయవంతం చేయాలని సిపిఎం బైక్ యాత్ర


### - సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. రామారావు.





అరకులోయ (విజయభాను న్యూస్) ప్రజా రక్షణ బేరి సిపిఎం పార్టీ చేపట్టిన బస్సు యాత్ర అరకు వెళ్లి మండల కేంద్రంలో నవంబర్ 2 గురువారం చేరుకుంటుంది. అరకు వెళ్లి మండలంలో కాఫీ రైతులు గిట్టుబాటు రేటు చెల్లించాలని మిరియాలు 1000 రూపాయలు, కాఫీ 500 రూపాయలు, పళు ృ100 రూపాయలు ఐ టి డి ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. విద్య, వైద్యం పేదలకు ఉచితంగా అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరుగుతుంది. పండించిన పంటలకు గిట్టు పెట్టు ధర ఏజెన్సీలో కోల్డ్ స్టోరేజ్ వంటి సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం ప్రజారక్షణ బేరి బైక్ యాత్ర డిమాండ్ చేస్తుంది. అరకు వెళ్లి మండలానికి కరువు మండలం గా ప్రకటన చేసి రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అటవీహక్కుల చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి ఫోడు పట్టాలు మంజూరు చేయాలి. జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పించాలి. ఏజెన్సీలో చెక్ డ్యాములు మరమత్తులు చేయాలి .సమగ్ర అభివృద్ధి కోసం అన్ని గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలి. మంచినీరు అన్ని గ్రామాల్లో అందించాలి. యువతకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. కాఫీ రైతులకు కాఫీ పట్టలు మంజూరు చేయాలి. సిపిఎం పార్టీ మండల నాయకులు సి హెచ్ గురుమూర్తి జె.భగత్ రామ్, నాని బాబు,మగ్గన్నా,రామన్న,కె.మొద్దు, కుమారి, బాలక్రిష్ణ,దొన్ను,పాల్గొన్నారు

# మధుమేహానికో కోత

## ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ చికిత్సలు







అసలే ఊబకాయం. ఆపై మధుమేహం. రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. బరువు తగ్గితే రెండింటినీ అదుపు చేసుకోవచ్చు. ఇందుకు ఆహార, వ్యాయామ నియమాలు కీలకమన్నది నిజమే గానీ నూటికి పది మందికే ఇవి ఉపయోగపడుతున్నాయి. మిగతావారి సంగతేంటి? ఇలాంటివారి కోసమే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు పుట్టుకొచ్చాయి. ఇవీ అందరికీ చేయటం కుదరదు. చాలామంది శస్త్రచికిత్సల మాట వినగానే బెంబేలెత్తి పోతుంటారు కూడా. ఈ నేపథ్యంలో మధ్యేమార్గంగా ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ పద్ధతులు సరికొత్త ఆశలు రేపుతున్నాయి.

ఊబకాయం పెద్ద సమస్య. దీంతో మధుమేహం ముప్పు పెరుగుతుంది. మధుమేహం మరింత తీవ్రమవుతుంది కూడా. రోజురోజుకీ వీటి బారినపడుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య గణన ప్రకారం.. తెలంగాణలో 41.7% మంది మగవారు, 40.2% మంది మహిళలు అధిక బరువు లేదా ఊబకాయం గలవారే. ఆంధ్రప్రదేశ్‌లోనైతే 44.4% మంది మగవారు, 37.7% మంది మహిళలు వీటితో సతమతమవుతున్నారు. అంతేకాదు.. పెద్దవారిలో సుమారు 20% మంది మధుమేహంతోనూ బాధపడుతున్నారు. ఊబకాయానికీ మధుమేహానికీ ప్రత్యక్ష సంబంధం ఉంటుండటం.. ఇవి రెండూ గలవారికి గుండెజబ్బులు, కాలేయానికి, క్లోమానికి కొవ్వు పట్టటం, అవయవాల చుట్టూ కొవ్వు పేరుకోవటం, కీళ్లు అరగటం, స్తంభన లోపం వంటి సమస్యల ముప్పు పెరుగుతుండటం వల్ల బరువు తగ్గించుకోవటం తక్షణ ప్రాధాన్యంగా మారిపోయింది. కనీసం 10% బరువు తగ్గినా సమస్యలను చాలావరకు తగ్గించుకోవచ్చు. ఇందుకు నిన్న మొన్నటి వరకు జీవనశైలి మార్పులు తప్ప మరో మార్గం కనిపించేది కాదు. వీటితో ఫలితం కనిపించకపోతే ఇక అంతే అనుకునేవారు. బరువును తగ్గించే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు అందుబాటులోకి రావటంతో కొత్త ఆశలు చిగురించాయి. అయితే శస్త్రచికిత్సలు చాలామందికి అనువైనవి కాకపోవటం, వీటిని చేయించుకోవటానికి భయపడటం పెద్ద అవరోధంగా మారింది. ఇలాంటి ఇబ్బందులను తప్పించటానికి ఎండోస్కోపిక్ పద్ధతిలో చేసే చికిత్సలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి ఉద్దేశం- పొట్ట మీద ఎలాంటి కోత పెట్టకుండానే లోపల్నుంచే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించటం, పేగుల పనితీరును మార్చటం.

### రెండు పద్ధతులు..

బేరియాట్రిక్ ఎండోస్కోపీ పద్ధతులను జీర్ణాశయానికే పరిమితమయ్యేవి, పేగుల పనితీరును మార్చేవి.. ఇలా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. జీర్ణాశయానికి చేసే చికిత్సలు బరువు తగ్గటానికి.. చిన్నపేగుల్లో చేసే చికిత్సలు మధుమేహం అదుపులోకి రావటానికి తోడ్పడతాయి.

### 1. జీర్ణాశయ చికిత్సలు

తిండి తగ్గితే బరువు తగ్గుతుంది. ఇది అందరికీ తెలిసిందే. ఆ విషయం తెలిసినా తిండి తగ్గించుకోలేకపోతే? జిహ్వా చాపల్యాన్ని ఆపుకోలేకపోతే? ఇలాంటివారి కోసం పురుడు పోసుకున్నవే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించే చికిత్సలు.

బుడగ అమర్చటం (ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్) జీర్ణాశయంలో బెలూన్‌ను ప్రవేశపెట్టి, తిండిని తగ్గించేలా చేయటం దీని ప్రత్యేకత. బెలూన్లలో ఓర్బెరా, ఓబలాన్, ట్రాన్స్‌పైలోరిక్ వంటి రకాలున్నాయి. బెలూన్‌ను ఎక్కడ ఉంచాలి? ఎప్పుడు తీయాలి? అనే దాన్ని బట్టి ఎవరికేది ఉపయోగపడుతుందన్నది నిర్ణయిస్తారు. అవసరమైతే రెండు, మూడు బెలూన్లు ప్రవేశపెట్టొచ్చు. ఓర్బెరా బెలూన్‌ను లోపలికి పంపించాక, దాన్ని చేరుకొని సెలైన్ ద్రావణంతో నింపుతారు. ఓబలాన్ బెలూన్ మాత్రలా ఉంటుంది. దీనికి ఒకవైపున సన్నటి గొట్టం ఉంటుంది. ముందు గొట్టాన్ని పట్టుకొని మాత్రను మింగిస్తారు. అల్ట్రాసౌండ్ పరీక్షలో చూస్తూ జీర్ణాశయంలో అవసరమైన చోట కుదురుకునేలా చేస్తారు. ఇది స్థిరపడ్డాక గొట్టం ద్వారా బెలూన్‌లోకి గాలిని నింపుతారు. అవసరమైతే ప్రతి నాలుగు వారాలకు ఒకటి చొప్పున ఇలాంటి బెలూన్లను మూడు వరకు అమరుస్తారు. ట్రాన్స్‌పైలోరిక్ బెలూన్ అయితే కొద్దిగా మత్తుమందు ఇచ్చి అమర్చాల్సి ఉంటుంది. ఇందులో పెద్ద బెలూన్‌కు మరో చిన్న బెలూన్ అనుసంధానంగా ఉంటుంది. ఎండోస్కోప్ ద్వారా దీన్ని లోపలికి పంపించి, సెలైన్ ద్రావణంతో నింపుతారు. పెద్ద బెలూన్ జీర్ణాశయంలోనే ఉంటుంది. చిన్న బెలూన్ అక్కడే ఉండొచ్చు లేదా చిన్నపేగులోకి జారిపోవచ్చు. ఈ ప్రక్రియ 15-30 నిమిషాల్లోనే పూర్తవుతుంది. కొద్ది గంటల్లోనే ఇంటికి వెళ్లిపోవచ్చు. పద్ధతి ఏదైనా బెలూన్ చేసే పని ఒక్కటే. జీర్ణాశయం పరిమాణాన్ని తగ్గించటం. దీంతో కొంచెం తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. తిండి తక్కువగా తినటం వల్ల బరువు తగ్గుతుంది. గ్లూకోజూ అదుపులోకి వస్తుంది.

శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) 30-40 గలవారికి, జీవనశైలి మార్పులను కచ్చితంగా పాటించటానికి అంగీకరించినవారికి బెలూన్ చికిత్స చేస్తారు. ఇంతకుముందు జీర్ణాశయ, అన్నవాహిక సర్జరీలేవీ చేయించుకొని ఉండకూడదు కూడా. సాధారణంగా బెలూన్‌ను ఏడాది దాటాక తీస్తారు.

### లోపల్నుంచి కుట్టటం (స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ)

జీర్ణాశయాన్ని కత్తిరించకుండా లోపల్నుంచే కుట్లు వేసి, సైజు తగ్గించటం దీనిలోని కీలకాంశం. ముందుగా స్వల్పంగా మత్తుమందు ఇచ్చి, నోటి ద్వారా ఎండోస్కోపీని జీర్ణాశయంలోకి పంపిస్తారు. తర్వాత ఒంపు తిరిగి ఉండే జీర్ణాశయం వైపున లోపల్నుంచే అధునాతన పరికరంతో కుట్లు వేస్తారు. దీంతో జీర్ణాశయం గొట్టం మాదిరిగా, అరటిపండు ఆకారంలోకి మారుతుంది. జీర్ణాశయం సైజు సుమారు 70-80% వరకు తగ్గిపోతుంది. అందువల్ల కొంచెం తినగానే కడుపు నిండుతుంది. జీర్ణాశయం కేలరీలు గ్రహించుకోవటమూ తగ్గుతుంది. ఆహారం ఎక్కువసేపు అక్కడే ఉండటం వల్ల చాలాసేపు ఆకలి వేయకుండానూ ఉంటుంది. ఇవన్నీ బరువు, గ్లూకోజు తగ్గటానికి తోడ్పడతాయి.

బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారు, సర్జరీ ఇష్టం లేనివారు దీన్ని చేయించుకోవచ్చు. 18 ఏళ్లు పైబడి, బీఎంఐ 30 కన్నా ఎక్కువగా ఉండేవారికే దీన్ని చేస్తారు. బెలూన్‌తో పోలిస్తే ఇది దీర్ఘకాలం.. 4-5 ఏళ్ల వరకు బరువు అదుపులో ఉండేలా చేస్తుంది. కుట్లు జీవితాంతం ఉన్నా ఏమీ కాదు. దుష్ప్రభావాలేవీ ఉండవు. జీర్ణాశయం స్వభావం, పనితీరు ఏమీ మారదు. పోషకాల లేమి తలెత్తదు.

### 2. చిన్నపేగు చికిత్సలు

ఇవి ప్రధానంగా మధుమేహం కోసం ఉద్దేశించినవి. మనం తిన్న ఆహారం జీర్ణమై, అందులోని పోషకాలు ఒంట బట్టటానికి చిన్నపేగు కీలకం. గ్లూకోజు స్థాయులను తగ్గించే జీఎల్‌పీ-1 వంటి హార్మోన్లు ఇందులోనే ఉత్పత్తి అవుతుంటాయి. నిజానికి చిన్నపేగు మొత్తం ఒకటే అయినా పోషకాలను గ్రహించుకోవటంలో ఒకో భాగం ఒకోలా ఉపయోగపడుతుంది. దీన్ని డియోడినం (తొలిభాగం), జెజునం (మధ్యభాగం), ఇలియం (చివరిభాగం) అని మూడు భాగాలుగా విభజించుకోవచ్చు. ఇవి జీవక్రియల్లో వేర్వేరు పనులను నిర్వర్తిసుంటాయి. అందుకే మధుమేహ నియంత్రణలో ఇప్పుడు చిన్నపేగు మీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. మున్ముందు మధుమేహ చికిత్సలో ఇలాంటి శస్త్రచికిత్స పద్ధతులే ప్రధానం కానున్నాయి.

### పేగులో గొట్టం (డియోడినల్-జెజునల్ బైపాస్ లైనర్)

దీన్ని డియోడినల్ స్లీవ్ అనీ అంటారు. తిన్న ఆహారాన్ని చిన్నపేగు తొలిభాగం, మధ్యభాగం మొదట్లో జీర్ణం కాకుండా చేయటం దీని ఉద్దేశం. ఎండోస్కోప్ ద్వారా మృదువైన, పలుచటి పొరతో కూడిన గొట్టంలాంటి పరికరాన్ని (ఎండోబ్యారియర్) చిన్నపేగు మొదట్లో అమర్చటం ఇందులోని కీలకాంశం. పరికరం సుమారు 60 సెంటీమీటర్ల పొడవుంటుంది. కిరీటంలా ఉండే దీని తలభాగాన్ని జీర్ణాశయం అడుగున బిగించి, కింది భాగాన్ని చిన్నపేగులో జెజునం మధ్యలోకి జారవిడుస్తారు. తర్వాత రంగు ద్రవాన్ని లోపలికి పంపించి పరికరం సరిగా కుదురుకుందో లేదో చూస్తారు. ఎండోబ్యారియర్ మూలంగా జీర్ణాశయంలో ముద్దగా మారిన ఆహారం డియోడినం, జెజునం తొలిభాగంలో జీర్ణం కాకుండానే కిందికి వెళ్లిపోతుంది. ఫలితంగా పేగులు పోషకాలు గ్రహించుకోవటం తగ్గుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించే జీఎల్‌పీ-1 హార్మోన్ స్థాయులు పెరగటానికీ ఇది తోడ్పడుతుంది. ఇలా రక్తంలో గ్లూకోజు స్థాయులు తగ్గేలా చేస్తుంది. జీఎల్‌పీ-1 హార్మోన్ మెదడు మీదా ప్రభావం చూపుతుంది. కడుపు నిండిన భావన కలిగించి, బరువు తగ్గటానికి దోహదం చేస్తుంది.

మధుమేహం నియంత్రణలో లేని ఊబకాయులకు, బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారికి, భారీ ఊబకాయులకు, ఇతరత్రా శస్త్రచికిత్సల కోసం గ్లూకోజు మోతాదులు తగ్గించుకోవాలని అనుకునేవారికిది బాగా ఉపయోగపడుతుంది. ఇది గంటలోనే పూర్తయ్యే చికిత్స. అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. గొట్టాన్ని ఆరు నెలల తర్వాత తొలగించొచ్చు. కావాలంటే ఏడాది వరకు కొనసాగించొచ్చు. అవసరమైతే మార్చి, కొత్తది వేసుకోవచ్చు. దీంతో రక్తంలో మూడు నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు కూడా 10-12% వరకు తగ్గటం విశేషం.

### జిగురుపొరను సరిదిద్దటం (డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్)

మధుమేహంతో బాధపడేవారిలో చిన్నపేగు తొలిభాగంలోని జిగురుపొర (మ్యూకస్) మందంగా తయారవుతుంది. దీంతో గ్లూకోజు మోతాదులను నియంత్రించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గుతుంది. దెబ్బతిన్న పొరను తొలగించి, పునరుత్తేజితం చేస్తే గ్లూకోజు స్థాయులూ నియంత్రణలోకి వస్తాయి కదా. డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్ (డీఎంఆర్) చేసే పని ఇదే. ఇందులో ముందుగా నోటి ద్వారా డియోడినంలోకి ఎండోస్కోప్‌ను పంపిస్తారు. అనంతరం జిగురుపొరలోకి సెలైన్ ద్రావణాన్ని ఎక్కించి, ఇతర పొరలు వేరయ్యేలా చేస్తారు. ఎండోస్కోప్ ద్వారా మరో ప్రత్యేక గొట్టాన్ని పంపిస్తారు. దీని చివర ఉండే వేడి బెలూన్ సాయంతో మందంగా మారిన జిగురుపొరను కాల్చేస్తారు. కొంత కాలానికి అక్కడ కొత్త జిగురుపొర పుట్టుకొస్తుంది.

### జిగురుపొరను కాల్చటం పునరుత్తేజితమైన జిగురుపొర

మందులతో గ్లూకోజు నియంత్రణలో రానివారికిది సురక్షితమైన, సమర్థమైన చికిత్స అనుకోవచ్చు. దీంతో హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతుంది. ఒక మాదిరి మధుమేహం గలవారికి మందుల అవసరం తప్పుతున్నట్టు, మధుమేహం మరీ ఎక్కువగా గలవారు మందుల మోతాదులు తగ్గించుకుంటున్నట్టు న్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. దీన్ని చేయించుకున్నాక అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. కాకపోతే ఇది తాత్కాలిక ప్రక్రియ. అవసరమైతే ఆర్నెల్లకోసారి చేయాల్సి ఉంటుంది. మనదేశంలో దీన్ని ప్రయోగాత్మకంగానే చేస్తున్నారు.

### జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి

బరువు, మధుమేహ చికిత్సలు చేయించుకున్నాక తొలి వారంలో ద్రవాలు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. లి 2-3 వారాల వరకు ద్రవాలతో పాటు మెత్తటి పదార్థాలు తినొచ్చు. లి 4వ వారం నుంచి రోజువారీ ఆహారం తీసుకోవచ్చు గానీ కేలరీలు తక్కువగా లభించేలా చూసుకోవాలి. లి ఆ తర్వాత కూడా ఆహార, వ్యాయామ నియమాలు కచ్చితంగా పాటించాలి.

# పుచ్చపండు లాంటి ఆరోగ్యం!



ఎండకాలం వస్తోందనగానే అందరి చూపు పుచ్చపండ్ల మీదికి మళ్లుతుంది. ఎర్రటి గుజ్జుతో కూడి, చూడగానే నోరూరించే వీటిల్లో నీటిశాతం చాలా ఎక్కువ. సుమారు 95% వరకూ నీరే ఉంటుంది. పుచ్చపండులో బీటా కెరొటిన్, విటమిన్ సి వంటి పోషకాలు దండిగా ఉంటాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లుగానూ పనిచేస్తాయి. అంటే రోగనిరోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతాయన్నమాట. పుచ్చపండు మాత్రమే కాదు.. తీయ దోస (హనీడ్యూ), ఖర్బూజా (క్యాంటలోప్) సైతం దీని కోవకు చెందినవే. ఖర్బూజాను ఒక ముక్క (80 గ్రాములు) తిన్నా ఆ రోజుకు అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఎ మోతాదులో సగం వరకు లభిస్తాయి. వీటిల్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయో చూద్దామా. కంటి చూపు మెరుగు: పుచ్చపండు గుజ్జు ఎర్రటి రంగులో ఉండటానికి కారణం బీటా కెరొటిన్. ఇది చర్మం, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. వయసు పెరుగుతున్నకొద్దీ కంట్లోని రెటీనా మధ్యభాగం క్షీణించటం మూలంగా చూపు తగ్గిపోయే సమస్యనూ ఇది నివారిస్తుంది. ఖర్బూజాలోని ల్యూటీన్, జియాగ్జాంతీన్ సైతం కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి. రక్త ప్రసరణ ఉత్తేజం: పుచ్చపండు గుజ్జు, తొక్కలో సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం దండిగా ఉంటుంది. ఇది నైటిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా ప్రేరేపిస్తుంది. ఫలితంగా రక్తనాళాలు విప్పారతాయి. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుంది.

**రక్తపోటు అదుపు:** పొటాషియం మూత్రం ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. అందువల్ల పొటాషియం తగినంతగా లభించాలంటే పుచ్చపండు తింటే సరి. ఇలా రక్తపోటు అదుపులో ఉండేలా చేసుకోవచ్చు. మరోవైపు దీనిలోని లైకోపేన్ గుండెజబ్బు ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది.

**పుండ్లు మాన్పుతుంది:** ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం ఉత్పత్తి కావటంలో పుచ్చపండులోని సిట్రులిన్ పాలు పంచుకుంటుంది. ఆర్జినైన్ రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే పుండ్లు త్వరగా మానటానికీ దోహదం చేస్తుంది.

**విషతుల్యాలు పోగొడుతుంది:** పుచ్చపండులో నీరు ఎక్కువగా ఉంటుంది కదా. పైగా ఇందులో ఖనిజాల పాళ్లు మెండు. అలాగే ఒంట్లో ఆమ్ల స్వభావాన్నీ తగ్గిస్తుంది. మూత్రం ఎక్కువగా వచ్చేలా చేస్తుంది. అందువల్ల ఒంట్లో పేరుకుపోయిన విషతుల్యాలు పోగొట్టుకోవాలని భావించేవారికిది ఎంతగానో ఉపయోగపడుతుంది.

**తక్షణ శక్తి:** పుచ్చపండు తేలికగా జీర్ణమవుతుంది. మంచి పిండి పదార్థాలు సైతం ఉండటం వల్ల తక్షణ శక్తినిస్తుంది. అందువల్ల నీరసం, నిస్సత్తువ వంటివి వెంటనే తగ్గుతాయి. మానసికంగానూ మంచి హుషారు, ఉత్సాహం చేకూరుతాయి.

**పలుకులూ మేలే:** పుచ్చకాయ గింజల్లోని పలుకుల్లో ఉండే ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు సైతం మేలు చేసేవే. వీటిల్లో పీచు కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని ఇనుమడింపజేసేవే.

# ఎందుకీ నోటిపూత? సమస్య-సలహా



సమస్య: నేను గత 3 నెలలుగా నోటిపూతతో బాధపడుతున్నాను. ఏమాత్రం కారం తగిలినా నొప్పి, మంట పుడుతున్నాయి. రైబోఫ్లావిన్ మాత్రలు వాడాను. పెద్దగా ఫలితం లేదు. దీనికి కారణాలేంటి? పరిష్కారమేంటి?

సలహా: నోటిపూత (అఫ్థస్ అల్సర్లు) తరచూ చూసే సమస్యే. నాలుక, బుగ్గలు, పెదాల మీద ఎక్కడైనా పుండ్లు పడొచ్చు. కొందరికి చిగుళ్ల మీదా ఏర్పడొచ్చు. ఇవి చిన్నవే అయినా బాగా ఇబ్బంది కలిగిస్తాయి. ఏం తిన్నా నొప్పి, మంట వేధిస్తాయి. మీలాగే చాలామంది నోటిపూతకు ప్రధాన కారణం బి విటమిన్ల లోపమే అనుకుంటుంటారు. రైబోఫ్లావిన్ వంటి మాత్రలు కొనుక్కొని వేసుకుంటుంటారు. నిజానికివి ఎందుకు ఏర్పడతాయన్నది కచ్చితంగా తెలియదు. బి విటమిన్ల లోపంతో నోటిపూత రావటం అరుదనే అనుకోవచ్చు. దీనికి రకరకాల అంశాలు దోహదం చేయొచ్చు. కొందరికి మానసిక ఒత్తిడితో రావొచ్చు. ఇలాంటి పుండ్లు విద్యార్థుల్లో.. ముఖ్యంగా యుక్తవయసులో ఎక్కువగా చూస్తుంటాం. బుగ్గలు, పెదాల లోపలి భాగం పొరపాటున పండ్ల కింద పడటంతోనూ పుండ్లు ఏర్పడొచ్చు. కొన్నిరకాల వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ముఖ్యంగా హెర్పిస్ మూలంగానూ పుండ్లు ఏర్పడొచ్చు. కొందరికి సోడియం లారిల్ సల్ఫేట్‌తో కూడిన టూత్‌పేస్ట్, మౌత్‌వాష్‌లతోనూ తలెత్తొచ్చు. కాఫీ, గుడ్లు, ఛీజ్, మసాలాలు, పుల్లటి పదార్థాలు పడకపోవటమూ కారణం కావొచ్చు. జీర్ణాశయంలో పుండ్లకు దారితీసే హెలికోబ్యాక్టర్ పైలోరీ బ్యాక్టీరియా మూలంగానూ ఇవి ఏర్పడొచ్చు. సీలియాక్ డిసీజ్, క్రాన్స్, అల్సరేటివ్ వంటి జబ్బులూ దీనికి దారితీయొచ్చు. ల్యూపస్ వంటి స్వీయరోగనిరోధక సమస్యలతో బాధపడేవారిలోనూ చూస్తుంటాం.

మామూలుగానైతే నోటిపూత వారం, రెండు వారాల్లో దానంతటదే తగ్గుతుంది. పెద్దగా మందుల అవసరమేమీ ఉండదు. మీరు పుండ్లు ఎలా ఉన్నాయన్నది తెలియజేయలేదు. ఒకవేళ పుండ్లు పెద్దగా ఉన్నా, తరచూ వస్తున్నా, రెండు వారాలు దాటినా తగ్గకపోతున్నా, పుండ్లు పెదాల చివర్ల వరకు విస్తరిస్తున్నా, భరించలేని నొప్పి వస్తున్నా, పుండ్లతో పాటు జ్వరం వస్తున్నా చికిత్స అవసరమవుతుంది.

మీకు ఇలాంటి లక్షణాలేవైనా ఉంటే దగ్గర్లోని జనరల్ ఫిజిషియన్‌ను సంప్రదించటం మంచిది. కారణాలను విశ్లేషించి తగు చికిత్స చేస్తారు. మీకు ఏవైనా పదార్థాలు పడకపోతే వాటిని తినకపోవటం, పండ్లు కూరగాయలు ఎక్కువగా తినటం, నోటిని శుభ్రంగా ఉంచుకోవటం, ఒత్తిడిని తగ్గించుకోవటం, కంటి నిండా నిద్రపోవటం ద్వారా వీటిని నివారించుకోవచ్చు.

# సీయం జగన్ కు వీడ్కోలు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాద బాధితులను పరామర్శించేందుకు ఈ రోజు మధ్యాహ్నం విశాఖ విమానా శ్రయం నుండి విజయనగరం చేరుకున్న ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి విజయనగరం పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్లో తిరిగి సాయంత్రం గం. 3.40 ని లకు విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. వారికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ డా. ఎ.రవి శంకర్, జీవిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ , పార్లమెంటు సభ్యులు బి.సత్యవతి, డిసిసిబి చైర్మన్ కోలాగురువులు, ఆర్డీవో హుస్సన్ సాహెబ్, తహశీల్దార్ జయ , పోలీసులు, ఎయిర్ పోర్ట్ అధికారులు తదితరులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి గం. 3.47 ని .లకు ప్రత్యేక విమానంలో విజయవాడకు తిరుగు పయనమ య్యారు. ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ , సీఎంఓఅదనపు కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి తదితరులు బయలుదేరి వెళ్లారు.

# సర్వీస్ నౌ తో గీతం అవగాహన ఒప్పందం



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలలో ఒకటైన అమెరికాకు చెందిన టెక్నాలజీ కంపెనీ సర్వీస్ నౌతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మరియు సర్వీస్ నౌ సంస్థ వర్క్‌ఫోర్స్ డవలప్‌మెంట్ డైరక్టర్ జి.బాస్కర్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ పరిశ్రమలకు విద్యాలయాలతో మెరుగైన సంబంధాల ద్వారా కాలానుగుణంగా సిలబస్‌లలో మార్పులు చేయవచ్చునన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా తమను తాము తీర్చిదిద్దుకోవడానికి ఈ తరహ ఒప్పందాలు ఉపయోగపడతాయన్నారు. సర్వీస్ నౌ సహకారంతో గీతం విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ సర్వీస్ నౌ సహకారంతో గీతం అధ్యాపకులు సమకాలీనా అంశాలపై శిక్షణ పూర్తిచేసుకున్నారని తెలిపారు. సర్వీస్ నౌ సంస్థ వర్క్‌ఫోర్స్ డవలప్‌మెంట్ డైరక్టర్ జి.బాస్కర్ మాట్లాడుతూ విద్యాలయాలు ఐటి రంగానికి తగిన నైపుణ్యాలను విద్యార్థులలో పెంచడానికి, సిలబస్‌లలో మార్పులకు తమ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో గీతం జిసిజిసి డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ తదితరులు డీన్ ప్రొఫెసర్ సిహెచ్ విజయశేఖర్, ప్రొఫెసర్ బసవరాజు, గీతం సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ శిరిష తదితరులు పాల్గొన్నారు.

## వైవీ సుబ్బారెడ్డి ని సత్కరించిన గంట్ల



ద్వారకానగర్(విజయభాను న్యూస్) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త,తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

అనంతరం ఘనంగా సత్కరించి సింహాచలం దేవస్థానంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు వివరాలను శ్రీను బాబు తెలియజేశారు. జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాలు సమస్య పై త్వరలోనే ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఈ సందర్భముగా వైవి సుబ్బారెడ్డి తెలియ జేశారని శ్రీను బాబు చెప్పారు.

## గాయం నుంచి కోలుకున్న హార్దిక్ పాండ్యా..!

భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా చీలమండ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ప్రస్తుతం నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్‌ను మొదలుపెట్టాడు. అయితే, దీనిపై బీసీసీఐ అధికారిక సమాచారం ఇవ్వలేదు. గాయం నుంచి కోలుకున్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. అయితే, ఆల్ రౌండర్ పూర్తిగా ఫిట్‌గా లేడని.. ఈ పరిస్థితుల్లో ఏమాత్రం తొందరపడకూడదని మేనేజ్‌మెంట్ భావిస్తున్నది.

# శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విశాఖపట్నం : విజయ భాను న్యూస్ : జీవీఎంసీ 18వ వార్డు ఎంవిపి కాలనీ అప్పూఘర్ - కైలాసగిరి రోప్ వే సమీపంలో ఉన్న శ్మశాన వాటిక అభివృద్ధికి సోమవారం శ్రీకారం చుట్టారు. శ్మశాన వాటికలో రూ.80 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు విశాఖపట్నం ఎంపి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి. సత్యన్నారాయణ , నగర మేయర్ హరి వెంకట్ కుమార్ సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ 18వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. 18వ వార్డు సర్వతో ముఖాభివృద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ వార్డులో అభివృద్ధి పనులు చురుగ్గా ప్రారంభమవుతున్నాయని తెలిపారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ 18వ వార్డులో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వార్డు వైసిపి ఇంచార్జ్ పుక్కళ్ళ ధన లక్ష్మి శంకర్ మాట్లాడుతూ చాలా కాలం నుంచి మరమ్మతులకు గురై ఉన్న ఈ శ్మశానవాటిక అభివృద్ధి పట్ల ఎం.వి.వి కి ఉన్న శ్రద్ధను కొనియాడారు. వార్డులో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. దీనికి ఎంవివి సత్యనారాయణ , మేయర్ హరి వెంకట కుమార్ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. 18వ వార్డుకు సంబంధించి తమకు అవగాహన ఉన్నంతవరకు అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు.

తన దృష్టికి రాని సమస్యలు ఉంటే ప్రజలు తెలియజేయవచ్చని తమ కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషింగ్ కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, జీవీఎంసీ జోనల్ కమిషనర్-3 విజయలక్ష్మి, 20వ వార్డు వైసీపి సీనియర్ నాయకుడు మువ్వల సురేష్, 9వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు ఉమ్మిడి దాసు, పావని తల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరదేశి, వైసీపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జివిఎంసి లో "జగనన్నకు చెబుదాం"కు 86 వినతులు

## - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నిర్ణీత సమయం లో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కారించాలని జివిఎంసి అధికారులకు నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి ఆదేశించారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యలయం లో జరిగిన "జగనన్నకు చెబుదాం" (స్పందన) కార్యక్రమములో జివిఎంసి కమీషనరు తో కలిసి పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భముగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్మాత్కంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమములో 86 అర్జీలు స్వీకరించడమైనదని తెలిపారు, అందులో ముఖ్యముగా ఒకటవ జోన్ కు 01, రెండవ జోన్ కు .09, మూడువ జోన్ కు 14, నాల్గవ జోన్ కు 07, ఐదవ జోన్ కు 13, ఆరవ జోను కు 14, ఏడవ జోన్ కు 01, ఎనిమిదివ జోన్ కు 08, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 19 ఫిర్యాదులు అందాయిని తెలిపారు. అలాగే పరిపాలన విభాగమునకు 04, రెవెన్యూ విభాగముకు 13, ప్రజారోగ్య విభాగమునకు 02, పట్టణ ప్రణాళిక విభాగమునకు 42, ఇంజినీరింగ్ విభాగమునకు 19, మొక్కల విభాగానికి 03, యుసిడి విభాగానికి 03 ఫిర్యాదులు వచ్చాయని మేయర్ తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ సంబంధిత అధికారులు మూడు రోజుల్లో లేదా నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించినవి, లేనివీ అనే వివరాలతో తర్వాత వచ్చే వారం జగనన్నకు చెబుదాం కార్యక్రమములో తెలియపరచాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు వై. శ్రీనివాసరావు, డా.వి.సన్యాసి రావు, జెడి అమృత్ విజయభారతి, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిసిపి సురేష్, చీఫ్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, ఎగ్జామీనర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు కృష్ణారావు, సత్యనారాయణరాజు, శ్యాంసన్ రాజు, డిసిఆర్ చుక్కల సత్యనారాయణ, , డిపిఓ చంద్రిక, , అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు డా.కిషోర్, బయోలీజిస్ట్ సాంబమూర్తి, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నిర్మూలనకు సహకరించండి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి





విశాఖపట్నం, అక్టోబర్ 30:- కాలుష్య నిర్మూలనకు నగర వాసులందరూ సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ నగర ప్రజలకు పిలుపు నిచ్చారు.

సోమవారం వారిరువురూ నగర కాలుష్య నిర్మూలనలో భాగంగా, మేయర్ తమ క్యాంపు కార్యాలయం నుండి షేరింగ్ ఆటోలో ప్రయాణించగా, కమిషనర్ సైకిల్ పై జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని, నగరంలో శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని, కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసి ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారులు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు.

అలాగే కాలుష్యం నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, నగర ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు.

# విశాఖపట్నం పోర్టు అధారిటీలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు-2023

విశాఖపట్నం (విజయభాను న్యూస్): సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ సూచనలకు అనుగుణంగా విశాఖపట్నం పోర్టు అధారిటీలో నేటి(30-10-2023) నుంచి 05-11-2023 వరకూ విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు 2023ను నిర్వహించేందుకు రంగం సిద్దమైంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ ఏటా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ మారు "సే నో టూ కరప్షన్ - కమిట్ టు ది నేషన్" థీమ్ తో వారోత్సవాలను నిర్వహిస్తోంది. వారోత్సవాల సందర్భంగా పోర్టులోని పరిపాలనా కార్యాలయ భవనంలో సమగ్రత ప్రతిజ్ఞను చేశారు. డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబె, ఐఆర్టిఎస్, పిఎల్ స్వామి, ఐఓఎఫ్ఎస్, చీఫ్ విజిలెన్స్ అధికారి, విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు కలిసి ప్రతిజ్ఞను చేశారు.వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులు పోర్టు సంబంధిత వ్యక్తులు మరియు సాధారణ పౌరులలో అవగాహన కల్పించడం ద్వారా రోజు వారీ కార్యకలాపాలలో పారదర్శకత, జావాబుదారీ తనం, మరియు న్యాయంగా వ్య వహరించడం వంటి అంశాలను పెంపొందించేందుకు కృషిచేయడం. తద్వారా నీతివంతమైన, విలువలను వారి ఆలోచనలలో నింపడం వంటి కార్యక్రమాల ద్వారా వారోత్సవాల సందర్భంగా అవినీతిని రూపుమాపేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తారు. వారోత్సవాల ప్రారంభానికి ముందే ఉద్యోగులలో సామర్థ్యాలను పెంపొందించేందుకు , పిఐడిపిఐ పై అవగాహన కల్పించేందుకు మూడు నెలల కాంపెయిన్ ను 16-08-2023న ప్రారంభించారు. వారోత్సవాల సందర్భంగా విశాఖపట్నం పోర్టు అధారిటీ పరిధిలో క్విజ్, ఎస్సే రైటింగ్, క్వోట్స్ కాంపిటీషన్ లను ఉద్యోగులకు మరియు కళాశాల, పాఠశాల విద్యార్థులకు నిర్వహించనున్నారు. పోర్టు పరిధిలోని వ్యాపారులతో కూడా సమావేశాన్ని నిర్వహించనున్నారు. 06-11-2023న వారోత్సవాల ముంగింపు కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు.ఈ సమాచారాన్ని పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు వివరించారు.

# కోహ్లీ బర్త్ డే రోజే ఇండియా-సౌతాఫ్రికా మ్యాచ్..




భారత క్రికెట్ జట్టు వెటరన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ త్వరలోనే 35వ పడిలోకి అడుగిడబోతున్నాడు. నవంబర్ 5న అతడి పుట్టినరోజు అన్న సంగతి కోహ్లీ ఫ్యాన్స్‌కు ప్రత్యేకంగా చెప్పాల్సిన లేదు. అయితే ఈసారి కోహ్లీ బర్త్‌డే మరింత స్పెషల్ కానుంది.

అదే రోజు వన్డే వరల్డ్ కప్‌లో భాగంగా భారత్.. ఈడెన్ గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్ ఆడబోతున్నది. ఈ నేపథ్యంలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) కోహ్లీకి సర్ప్రైజ్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. రన్ మిషీన్ బర్త్ డేను వినూత్నంగా నిర్వహించేందుకు గాను స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చే ప్రేక్షకు లందరికీ (సుమారు 70 వేలు) కోహ్లీ ఫేస్ మాస్కులను అందించనుంది. అంతేగాక ఇన్నింగ్స్ మధ్యలో ఫైర్ వర్క్స్, ప్రత్యేకమైన లేసర్ షోను ఏర్పాటు చేయనుంది. ఇది ముగిశాక కోహ్లీ కోసం ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చిన కేక్‌ను అతడి చేతుల మీదుగా కట్ చేయించేందుకు క్యాబ్ సన్నాహకాలు చేస్తోంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com